సదాశివనగర్ లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా సదాశివనగర్ లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్ ప్రారంభించారు.సదాశివనగర్ లో కామారెడ్డి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలందరూ అర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబేడ్కస్మన్ ద్వారా పరిష్కారం పొందవచ్చు అన్నారు. బ్యాంకులో అందించే సేవింగ్ పథకాలను, రుణ పథకాలను, బీమా పథకాలను, సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు ఆర్థిక అక్షరాష్ట కేంద్రాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కెనరా బ్యాంకు ఇదివరకే జిల్లాలో 3 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్పాన్సర్ చేసిందని ప్రస్తుతం మరో మూడు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్పాన్సర్ చేశామన్నారు. రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ మరియు కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో,

సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కెనర బ్యాంక్ మేనేజర్ కే. రవి కుమార్ , యూనియన్ బ్యాంక్ మేనేజర్ భువనేశ్వర్ , డిస్ట్రక్ కో ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ జయశ్రీ పాల్గొన్నారు.

బెల్లంపల్లి నూతన ఏసీపీగా రవికుమార్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి నూతన ఎసిపిగా రవికుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి డివిజన్ లో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు పోలీస్ ఉన్నతాధికారుల సహకారంతో అన్ని విధాల కృషి చేస్తానన్నారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు. ఏసీపీ రవికుమార్ గతంలో బెల్లంపల్లి టూ టౌన్, నెన్నెల ఎస్సైగా పనిచేశారు..

తాండూర్ మండల ఎంపీడీవోగా పి శ్రీనివాస్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 2024 (వాయిస్ టుడే) : బుధవారం రోజున తాండూర్ మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమములో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి (మాదారం ఎంపీటీసీ) సూరం రవీందర్ రెడ్డి, తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి ఈసా, సిరంగీ శంకర్ ఎంపీటీసీ, తాండూర్ మండల్ మాజీ యూత్ ప్రెసిడెంట్ పుట్ట శ్రీనివాస్, రేచిని గ్రామా పంచాయతీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షైక్ హైమద్, వేమూర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లిలోని ఆర్.పి గార్డెన్స్‌లో జరిగిన RP నామసాని అరుణ కూతురు శ్రీనిజ-అజయ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నాయకులు ఏలూరి వెంకటేష్, నూనేటి సత్యనారాయణ, కిరణ్, బెడ్డల విజయ్ కుమార్ పాల్గొని వధూవరులని ఆశీర్వదించారు.

కొమురవెల్లి రైల్వే స్టేషన్‌కు నేడు శంకుస్థాపన

శంకుస్థాపన చేయనున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 14: సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్మించనున్న రైల్వేస్టేషన్ (హాల్ట్)కు గురువారం కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధిశాఖ మంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. మనోహరాబాద్- కొత్తపల్లి నూతన రైలు మార్గంలోని కొమురవెల్లిలో కొత్త స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొననున్నారు.

భార్య, అత్తింటివారే ఆయువు తీశారు

వరంగల్‌లో యువకుడి దారుణ హత్య

కరీమాబాద్, ఫిబ్రవరి 14: భార్య, అత్తింటి వారి చేతిలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. కళ్లలో కారం కొట్టి, బండ రాయితో మోదడంతో దుట్ట శ్రీనివాస్(32) అనే యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసు కథనం ప్రకారం.. వరంగల్‌లోని రంగంపేట ప్రాంతానికి చెందిన దుట్ట శ్రీనివాస(32)కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. నగరంలోని రంగశాయిపేటకు చెందిన రమ్యతో అతనికి 2015లో వివాహమైంది. మనస్పర్ధల వల్ల ఏడాదికే శ్రీనివాస్, రమ్య పరస్పర కేసులు పెట్టుకున్నారు. దీంతో రమ్య ఎనిమిదేళ్లుగా తల్లిదండ్రులు రమేష్, విజయ, సోదరుడు అఖిల్‌తో కలిసి వారింట్లోనే ఉంటుంది. అయితే రమ్య తనకు దూరం కావడానికి అత్తింటి వారే కారణమని శ్రీనివాస్ భావించేవాడు. భార్యతోపాటు అత్తింటి వారిపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టేవాడు. శ్రీనివాస్ వేధింపులు అధికం కావడంతో రమ్యను ఆమె తల్లిదండ్రులు కొంతకాలం క్రితం హైదరాబాద్ పంపించారు. అయితే, రంగశాయిపేటలో ప్రస్తుతం జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల కోసం రమ్య ఇంటికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ మంగళవారం రాత్రి రమ్య ఇంటి దగ్గరికి వెళ్లాడు. శ్రీనివాసను గమనించిన రమ్య కుటుంబసభ్యులు తమ ఇంటికి ఎందుకొచ్చావంటూ నిలదీయడంతో వాగ్వాదం మొదలైంది. ఈ క్రమంలో సహనం కోల్పోయిన రమ్య, రమేష్, విజయ, అఖిల్ కలిసి శ్రీనివాస్ కళ్లలో కారం చల్లి అక్కడున్న బండరాయితో తలపై బలంగా మోదారు. దీంతో శ్రీనివాస్ కుప్పకూలగా ఓ తాడును అతని మెడకు బిగించి ప్రాణం తీశారు. నిందితులు నలుగురు పోలీసులకు లొంగిపోయినట్టు సమాచారం.

ఘనంగా వసంత పంచమి....

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 14 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లాలో వసంత పంచమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వసంత పంచమి ని జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ఉదయం నుండి భక్తులు, దర్శనాలు, అర్చనలు, చిన్నారుల అక్షరాభ్యాసం కొసం క్యూ కట్టారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇలిచిపూర్ సరస్వతి దేవి ఆలయంలో బుధవారం చిన్నారుల అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

నూతన రూరల్ సీఐను కలిసిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి రూరల్ నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ ఆఫ్జాలోద్దీన్ ని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు రూరల్ సీఐ ను కలిసిన వారిలో టీపీసీసీ మైనారిటీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ అన్వర్ ఖాన్, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ మైనారిటీ మాజీ అధ్యక్షులు జావీద్ ఖాన్, మైనారిటీ నాయకులు యండి వాజీర్, షేక్ గౌస్, అఫ్జాల్ బాబా, యండి అసిఫ్, యండి అలీ తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో ఏదైనా సాధించవచ్చు: బ్రహ్మకుమారి లలిత

గంభీరావుపేట ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ గురించి విలువలతో కూడిన జీవితం కోసం ఏం చేయాలో విద్యార్థిని విద్యార్థులకు బ్రహ్మకుమారి లలిత వివరించడం జరిగింది విద్య ద్వారా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణతో కూడిన జీవితం కోసం ఏం చేయాలో పలు విషయాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీలు లలిత సువర్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాస్తవమేనా....?

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా బిబిపేట, దోమకొండ మండలాలలో పంచాయతీలలో జరుగుతున్న పనితీరు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నత అధికారులకు పంపిన నివేదికలు వాస్తవమేనా అని గుసగుసలు వినిపిస్తున్న, జిల్లాలో 526 గ్రామపంచాయతీలు ఉండగా ఎ ఒక్కరు ఇద్దరు తప్ప, ఏ కార్యదర్శి స్థానికంగా ఉండకపోవడం వాస్తవమని జిల్లా అధికారులకు తెలిసిన వారు స్థానికంగా ఉండకపోవడంతో ఎవరికివారె, యమునా తీరే అన్న చందంగా మారింది. స్థానికంగా ఉండాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, ఏ ఒక్కరు? స్థానికంగా ఉండకపోవడం మతలబ్ ఏంటో జిల్లా స్థాయి అధికారులకు తెలిసి ఉంటుంది. సర్పంచుల పదవీకాలం ముగిసి, ప్రత్యేక అధికారుల పాలను షురూ అయింది, ఉమ్మడి దోమకొండ (పాత తాలూకా) మండలంలో ఉన్న ఒక కార్యాలయం ల్లో జరుగుతున్న పనితీరు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.ఆ కార్యాలయంలో జరిగిన ఘటన వాస్తవమేనా అన్న అనుమానాలు నెలకొన్నాయి.

సిఇఐఆర్ అప్లికేషన్‌లో సెల్ ఫోన్ రికవరీలో రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా మొదటి స్థానం

- ఎస్పి సిందు శర్మ

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 14 (వాయిస్ టుడే) తెలంగాణా రాష్ట్రంలో లో సిఇఐఆర్ అప్లికేషన్ లొ సెల్ ఫోన్ రికవరీ లో కామారెడ్డి జిల్లా మొదటి స్థానం లొ ఉందని కామారెడ్డి ఎస్పి సిందు శర్మ వెల్లడించారు. కామారెడ్డి జిల్లాలో పడిపోయిన, దొంగిలించబడిన మొబైల్ ఫోన్ల యొక్క యజమానులు పోలీస్ లకు పిర్యాదు విషయంలో సిఇఐఆర్అప్లికేషన్ తో మొబైల్ ఫోన్ లను నమోదు చేయగా ఇప్పటికే 1053 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి బాదితులకు అందంచమని అన్నారు.కామారెడ్డి జిల్లా సబ్ డివిజన్ వారిగా వివరములు....బాన్సువాడ సబ్ డివిజన్: 442, కామారెడ్డి సబ్ డివిజన్: 398, ఎల్లారెడ్డి సబ్ డివిజన్ :213. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని ఆమె అభినందించారు.